01ATP13FF_01ATP13FF.qxd 13-01-2026 PM 11:08 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 14 జనవరి 2026 పేజీలు : 04

# అనంతపురంలో దౌర్జన్యకాండ




అనంతపురం ఎగ్జిబిషన్ వద్ద జరిగిన దాడి దృశ్యాలు




మద్యం దుకాణం సిసి పుటేజీ దృశ్యం



మద్యం షాప్ యజమాని వెంకటరమణ

- ఎమ్మెల్యే దగ్గుబాటి వర్గీయుల దాడులు
- ఎమ్మెల్యేకి డబ్బులు ఇవ్వనందుకే దాడి చేశారంటున్న ఎగ్జిబిషన్ నిర్వాకుడు ఫక్రుద్దీన్
- మద్యం దుకాణం పై దాడి ఎమ్మెల్యే వర్గీలో పని అంటున్న బాధితుడు నంబూరి
- ఎవరు దాడి చేశారు అన్నది సీసీ పుటేజులు చూస్తే తెలుస్తుందన్న మద్యం షాప్ యజమాని
- కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ
- దాడులు చేసిన వారిపై చర్యలు ఉండేనా?

**అనంతపురం, జనవరి 12, (ప్రభాతవార్త బ్యూరో)**

జిల్లా కేంద్రమైన అనంతపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వర్గీయులు రెండు సంఘటనలో దాడులు చేశారని బలంగా ఆరోపణలు వస్తున్నాయి. ఎగ్జిబిషన్ నిర్వాకుల పైన, ఓ మద్యం దుకాణం పైన దాడి చేసిన సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి. నగరంలోని రుద్రంపేట వద్ద నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ నిర్వాకుడు పకృదిన్, ఆయన అన్న కుమారుడు, కార్మికులపై ఎమ్మెల్యే వర్గీయులు దాడి చేసిన సంఘటనలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గన్ మెన్ షేక్షావలి పై జిల్లా ఎస్పీ జగదీష్ సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఈ సంఘటనలో ఎమ్మెల్యే వర్గీల తో పాటు గన్మెన్ కూడా బెదిరించారనే కారణం తోను, గొడవ జరిగే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే కారణంతో గన్ మెన్ పై కూడా జిల్లా ఎస్పీ తీవ్రంగా స్పందించినట్లు సమాచారం. ఎమ్మెల్యే సన్నిహితుడు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యుడు గంగారం పై కూడా కేసు నమోదు చేసే విషయాన్ని పోలీసు అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. సోమవారం రాత్రి, ఆదివారం ఉదయం జరిగిన ఎగ్జిబిషన్ వద్ద జరిగిన గొడవ, వివాదంపై ఎగ్జిబిషన్ నిర్వాకుడు పకృదీన్ , బాధితులు ప్రత్యేకంగా నాలుగవ పట్టణ పోలీసులకు, అనంతపురం డిఎస్పి కి, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో పోలీస్ అధికారులు ఈ సంఘటనపై తీవ్రంగా అన్నీ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఎగ్జిబిషన్ నిర్వహించేందుకు డబ్బులు ఇవ్వాలని ఎమ్మెల్యే వర్గీయులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వనందుకే బెదిరింపులకు పాల్పడుతున్నారని , నేను తెలుగుదేశం పార్టీ పార్టీలో ఉన్నానని, కార్పొరేషన్ ఎన్నికల్లో టిడిపి తరఫున పోటీ చేశామని , అయినప్పటికీ ఎమ్మెల్యే వర్గీయులు దాడులు చేయడం ఏంటని ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం అనంతపురం నగరంలోని ఓ మద్యం దుకాణానికి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టిన సంఘటన అలజడి రేపుతోంది. అనంతపురం నగరంలో జాతీయ రహదారి సమీపంలోని డీమార్ట్ ఎదురుగా ఉన్న నంబూరి వైన్స్ దుకాణాన్ని తెల్లవారుజామున 3గంటల సమయంలో

మిగతా 3లో...







## లక్ష్మీరథం మండపానికి మంత్రి సత్యకుమార్ శంకుస్థాపన

రైతులను మోసం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారు : రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్

**ధర్మవరంటౌన్,జనవరి 13 ప్రభాతవార్త**

పట్టణంలోని లక్ష్మీమీచెన్నకేశవ స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించనున్న లక్ష్మీరథ మండపం(వాహన మండపం) నిర్మాణానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ కూటమి పార్టీనాయకులతో మంగళవారం శంకు స్థాపన చేశారు. ముందుగా మంత్రిసత్యకుమార్ చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... అత్యంత ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పురాతన చెన్నకేశవస్వామి ఆలయం శిథిలావస్తకు చేరుకున్న పాతవాహన మంటపాన్ని తొలగించి భక్తుల సౌకర్యార్థం నూతన వాహన మండపం నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషకరమన్నారు రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా అవసరమైన నీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. గతంలో జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణంలో రైతుల భూములను అనుమతి లేకుండా అన్యాయం చేశారని విమర్శించారు. ప్రస్తుతం రైతులకు న్యాయం చేయడం ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రదాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తొందని, సీఎం చంద్రబాబునాయుడు దూర దృష్టి పాలనలో రాష్ట్రం అబివృద్ధి పథంలో నడుస్తోం దన్నారు. ఉప ముఖ్యమంత్రిపవన్ కల్యాణ్ ప్రజలపక్షాన నిలబడి పనిచేసు న్నారన్నారు. మంత్రిలోకేశ్, పరిటాలశ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి తదితరుల సహకారంతో ధర్మవరం అబివృద్ధికోసం సమిష్టిగా కృషిచేస్తామన్నారు.గత వైసీపీ పాలనలో నీటి ప్రాజెక్టులు, వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. రైతులను మోసం చేసిన వారే నేడు నీతులుమాట్లాడటం విడ్డూరంగా ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అడహక్ కమిటి చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్, ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, పరిశేసుదాకర్, సంధారాఘవ, నాగూర్ హుస్సేన్,రాళ్లపల్లిషరీప్, మాధవరెడ్డి, కేశగాళ్లశీన, బీజేపీ నాయకులు జింకాచంద్ర పాల్గొన్నారు.



లక్ష్మీరథ మండపానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

## ఉత్సాహం నింపేందుకే సాంప్రదాయ పండుగల నిర్వహణ

- జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్
- అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు
- పోలీస్ కార్యాలయంలో పల్లెటూరి వాతావరణం



ఉట్టి కొడుతున్న జిల్లా ఎస్పి ఎస్.సతీష్‌కుమార్



అలంకరించిన ఎడ్లబండి వద్ద కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పి, చిత్రంలో అడిషనల్ ఎస్పి తదితరులు

**పుట్టపర్తి, జనవరి 13, ప్రభాతవార్త**

పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం ఉదయం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఆయన సతీమణి ధరణితో, అడిషనల్ ఎస్పీ అంకిత సురాని ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భోగి మంటలు వెలిగించి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. నిత్యం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బందికి సంక్రాంతి సంబరాలు ఒక్కసారిగా పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా ప్రత్యేక ఉత్సాహాన్ని నింపాయి. సాంప్రదాయ దుస్తులలో పాల్గొన్న జిల్లా ఎస్పీ గంగిరెద్దులకు పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి అనేది అందరికీ చెందిన పండుగ అని, సాంప్రదాయ బద్ధంగా ఈ పండుగను పోలీస్ కుటుంబాల మధ్య చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సాంప్రదాయ పండుగలను కులాలు, మతాలకు అతీతంగా ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వేడుకలు పోలీసులపై ఉండే విధి ఒత్తిడిని తగ్గించి, మానసిక ఉల్లాసం, నూతనోత్సాహాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని ఎస్పీ సూచించారు.

### ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

సంక్రాంతి పండుగ వేడుక సందర్భంగా కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పోలీసు కుటుంబ సభ్యులైన మహిళలు వేసిన రంగవల్లులు (ముగ్గులు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కమిటీ సభ్యులు ముగ్గులు పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. లెమన్ స్పూన్, డ్రాయింగ్ పోటీలు, గోళీలు, బొంగరాలు, చిల్లకట్టే వంటి సాంప్రదాయ ఆటలు నిర్వహించగా, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్పీ స్వయంగా పిల్లలతో కలిసి గాలిపటాలు , ఎగురవేసి , బొంగరాలు ఆటలలో అందరిలో ఆనందాన్ని నింపారు. కార్యక్రమం ముగింపులో వివిధ పోటీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి మరియు వారి పిల్లలకు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ దంపతులు, అడిషనల్ ఎస్పీ అంకిత సురాని బహుమతులు అందజేశారు. పోలీస్ కుటుంబాలలో నూతనోత్సాహం నింపిన ఈ సంక్రాంతి సంబరాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఐదు సబ్ డివిజన్ల డీఎస్పీలు, సిఐలు ఎస్సైలు డిపిఓ మరియు ఏఆర్ పోలీస్ సిబ్బంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్పి దంపతులు దృశ్యం



ఎస్పి కుమారుడు దేవరుద్రన్‌కు బహుమతి అందిస్తున్న అడిషనల్ ఎస్పి అంకిత సురాని

## యాడికిలో జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**యాడికి, జనవరి 13 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యాడికి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం ఆవరణలో మంగళవారం జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో దాదాపు 167 మంది పాల్గొనగా వీరిలో 17 మంది మహిళలకు నిర్వాహకులు బహుమతులను ప్రదానం చేశారు. మిగిలిన వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందచేశారు. ఈ ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పరిశీలించారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి తాడిపత్రి మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ భూమా నాగరాగిణి, తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

సంక్రాంతి హరితలక్ష్మి పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారి వివరాలు ఇలా వున్నాయి. మొదటి బహుమతి ఎం.నాగలక్ష్మి, 2వ బహుమతి సరిత, 3వ బహుమతి శరణ్య, 4వ బహుమతి శిరీష, 5వ బహుమతి రేణుకాదేవి, 6వ బహుమతి వనజ, 7వ బహుమతి నాగలక్ష్మి, 8వ బహుమతి హేమలత, 9వ బహుమతి శ్రావణి, 10వ బహుమతి రాజేశ్వరి, 11వ బహుమతి అశ్విని, 12వ బహుమతి రాజి, 13వ బహుమతి వర్షిత, 14వ బహుమతి మాదాన ఈశ్వరి, 15వ బహుమతి జోత్స్న, 16వ బహుమతి బిందుమతి, 17వ బహుమతి మౌనిక గెలుపొందారు. గెలుపొందిన వారికి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూమా నాగరాగిణి, దాతలు శుభాకాంక్షలు తెలిపారు

ఈ కార్యక్రమానికి సహకరించిన స్పాన్సర్లు దడియాల ఆదినారాయణ, డిపో రాజు అండ్ ఫ్రెండ్స్, గొర్తి రుద్రమ నాయుడు, స్టోర్ డీలర్ల సంఘం, జనసేన సునీల్‌కుమార్, టెన్సింగ్ నాయుడు, తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, కూన వెంకటస్వామి, గన్నే రమేష్, వంగనూరు రాజశేఖర్, స్టాంపుల సూరి, దేవేంద్రనాయుడు, సునీత పట్టు వస్త్రాలయం, వద్ది రాజశేఖర్, చంద్రమౌళీశ్వరరెడ్డి, ఇండ్ల నందగోపాల్, వెలిగండ్ల ఆదినారాయణ, వెలిగండ్ల ఉపేంద్ర, కోడూరు చంద్రశేఖర్‌రెడ్డి, మారుతి సెల్ పాయింట్ వంకం నాగమయ్య, కుమ్మేత నాగేంద్ర, మారుతి ఎలక్ట్రానిక్స్, విశ్వం, నరేంద్ర డెకరేషన్స్, కడ్డీల నాగేంద్రలకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి



విజేతలకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

## పూల ప్రసాద్ మృతికి సంతాపం తెలిపిన వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత




పూల ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త**

శింగనమల మండలం వైఎ స్ఆర్ సిపి కన్వీనర్ పూల ప్రసాద్ మృతికి అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌షిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలిపారు. గత కొద్దిరోజులుగా కిమ్స్ సవేరా ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఆయన తుది శ్వాస వదిలారు. విషయం తెలుసుకున్న అనంతపురం వెంకటరామిరెడ్డి సమన్వయ కర్తలు సాకే శైలజానాథ్, తలారి రంగయ్య ఎన్ఆర్ఐ విభాగం కన్వీనర్ ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, గార్లదిన్నె నారాయణ రెడ్డిలతో కలిసి పూల ప్రసాద్ బౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. నిబద్ధత గల నాయకున్ని కోల్పోయారన్నారు. ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటని ప్రసాద్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## తూతూ మంత్రంగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం

- రూ.22.73 కోట్లు ముగింపు నిల్వ చూపిన అధికారులు - బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేసిన కౌన్సిలర్లు




బడ్జెట్ సమావేశాన్ని నిర్వహిస్తున్న చైర్‌పర్సన్, కమీషనర్ , కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కుమార్‌గౌడ్

**గుంతకల్లు, జనవరి 13 ప్రభాతవార్త**

2026-27 నూతన ఏడాది ఆర్థిక బడ్జెట్ అంచనాలు 2025-26 ఆర్థిక సంవత్సర సవరించిన బడ్జెట్ అంచనాలపై మంగళ వారం చైర్‌పర్సన్ భవాని అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. అధికారులు గత ఏడాది ఏప్రిల్ నాటి ఆర్థిక సంవ త్సరపు వాస్తవిక ప్రారంభపు విలువ 48.47 కోట్లను, 2025-26 సంవత్సరపు సవరించిన అంచనా బడ్జెట్ ప్రారంభ నిలువుగా తీసుకొని పన్నులు, ఫీజులు తదితర జమలు అంచనాలు 2025 -26 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలలో జమలు 45.80 కోట్లను అంచనా వేశారు. ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి పనులకు ఆయా పద్దు కింద ఇంతవరకు చేసిన పనులకు అన్ని ఖర్చులు 61.66 కోట్లను అంచనా వేయబడి తర్వాత ముగింపు నిల్వగా 32.61 కోట్లు అంచనా వేశారు. అయితే 2026-27 ఆర్థిక సంవత్సరానికి 32.61 కోట్ల రూపాయల ముగింపు నిల్వను ప్రారంభం నిల్వగా తీసుకుని ఆదాయ వ్యయ అంచనాల వనరులను బట్టి అందుకు అనుగుణంగా నిర్దేశించారు. 2026-27 ఏడాదిలో బకాయిల వసూలు దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే గ్రాంట్లు, పన్నులు, ఫీజులు జమలు కలుపుకొని 48.14 కోట్లుగా అంచనా వేశారు. అలాగే అన్ని వ్యయాలు ఆయా పద్దుల కింద కంటెంట్ ఖర్చులు మొదలగు కేటాయింపులు చూపి అభివృద్ధి పనులకు సమకూరే కేటాయింపులు చూపించారు. మొత్తం వ్యయం 58.3 కోట్లు అం చనా వేశారు. మొత్తంగా ఈ ఆర్థి క సంవత్సరంలో అన్ని ఖర్చులు, వ్యయాలు పోను 22.73 కోట్ల రూపా యలను మిగులు బడ్జెట్‌గా అంచనా వేశారు. దీంతో టిడిపి కౌన్సిలర్లు పవన్ కుమార్‌గౌడ్, కృపాకర్, వైసిపి కౌన్సిలర్ లింగన్నలు బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ వార్డుల్లో అభివృద్ధి పనులు జరగకపోయినా నిధులు బడ్జెట్ చూపిం చారని వాపోయారు. రైల్వే స్టేషన్ రోడ్డుకు వెళ్లే దారిలో నూతన కాంప్లెక్స్ దగ్గర రోడ్డు ఆక్రమించడంతో రాకపో కలకు ఇబ్బందిగా మారిం దన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కు క్కల బెడద, పారి శుధ్య నిర్వహణ సక్రమంగా లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమీషనర్ నయీమ్‌అహ్మద్, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, ఎంఈ ఇంతియాజ్‌అలీ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీ సర్ మోహన్, డీఈలు షబానా, రవిప్రకాష్ నాయుడు, ఏఈలు హరికృష్ణ, సుదర్శన్, ప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించిన ఎన్‌జీఓ సేత్రీస్

4 >>

## వేమన జయంతోత్సవాలకు మాజీ ఉప రాష్ట్రపతిని ఆహ్వానించిన ఎమ్మెల్యే కందికుంట


**కదిరి, జనవరి 13 ప్రభాతవార్త**

మానవీయ విలువలను తన పద్యాల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన ఆద్యాత్మిక సంఘ సంస్కర్త ప్రజాకవి వేమన జయంతి ఉత్సవాలను ఈ నెల 19న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందని ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు మంగళవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆహ్వానించారు. మాజీ ఉప రాష్ట్రపతిని మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి, వేమన జయంతి ఉత్సవాలకు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట సాహితీ పరిశోధకుడు డా.ఉద్దండం చంద్రశేఖర్, గాయకుడు మాదిగుబ్బ (ఈ టీవి పాడుతా తీయగా ఫేమ్) సుధాకర్ ఉన్నారు.



మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

## పాల వెంకటాపురంలో ఘనంగా కొల్లాపురమ్మ జాతర



బ్రహ్మసముద్రం జనవరి 13 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం పరిధిలోని పాల వెంకటాపురంలో కొల్లాపూర్ అమ్మ దేవి జాతర మహోత్సవాలు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా మంగళవారం కొల్లాపూర్ అమ్మ దేవికికొల్లాపూర్ అమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రజల అమ్మవారిని దర్శించుకున్నారు. వారం రోజులు ఘనంగా నిర్వహించే జాతరలో భాగంగా సోమవారం అనేక సాంస్కృతిక నృత్యాలు నిర్వహించి ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది కోరిన కోరికలు తీర్చే కొల్లాపురం దేవి దర్శనార్థం ప్రజల కొల్లాపూర్ అమ్మ దేవిని దర్శించుకున్నారు.

## కౌన్సిలర్‌కు రోడ్డు ప్రమాదం


### తీవ్రంగా గాయపడిన కౌన్సిలర్ మంజునాథ్ పరిస్థితి విషమించడంతో బళ్ళారికి తరలింపు

రాయదుర్గం జనవరి 13 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణం మున్సిపల్ కౌన్సిలర్ ఐనాపురం మంజునాథ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన రాయదుర్గంనుంచి ద్విచక్రవాహనంలో కర్ణాటకలోని మలకమూర్ పట్నానికి వెళుతున్న మంజునాథ ప్రమాదానికి గురయ్యాడు ఈ ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సలు అందించారు పరిస్థితి విషమంగా ఉండడంతో విషమించడంతో బళ్ళారి విమ్స్కు తరలించారు ప్రమాద సంఘటనపై పలువురు వైసిపి కౌన్సిలర్లు వైసీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

## కెజిబివిలో పోస్టులుకు దరఖాస్తు చేసుకోండి

గుమ్మఘట్ట జనవరి 13 ప్రభాతవార్త



మండల విద్యాశాఖాధికారి పి సోమశేఖర్

కెజిబివిలో ఖాళీగా ఉన్న భోధన, బోధనేతర ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోన్నట్లు మండల విద్యాశాఖాధికారి పి సోమశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఖాళీగా ఉన్న పోస్టులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నట్లు తెలిపారు గుమ్మఘట్ట కెజిబివి లో అకౌంటెంట్ మరియు ఏ ఎన్ ఎం పోస్టులు భర్తీ చేయడానికి మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు ఈ నెల 12 వ తేదీ నుంచి 23 వ తేదీ లోపు అనంతపురం సమగ్ర శిక్ష కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని పూర్తి వివరాలుకు http://samagrashikshaatp.blogspot.com వెబ్ సైట్ ను సంప్రదించాలని మండల విద్యాశాఖాధికారి పి సోమశేఖర్ పేర్కొన్నారు.

## పండుగవేళ దురుసుగా ప్రవర్తిస్తే తాటతీస్తా...ఎస్ఐ. సుమన్



ఎస్ఐ. సుమన్

శెట్టూరు, జనవరి 13 ప్రభాతవార్త

మండలం ప్రజలకు ఎస్ఐ సుమన్ ముందస్తుగా సంక్రాంతి పర్వదినాన శుభాకాంక్షలు తెలియజేస్తూ, అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు, కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ నీలకంటేశ్వర సూచనల మేరకు శాఖపరమైన హెచ్చరికలు జారీ చేశారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా మండల వ్యాప్తంగా కోడిపందాలు, మట్కా మొదలైనటువంటి చట్ట విరుద్ధమైన ఆటలకు పాల్పడినట్లు సమాచారం అందితే అటువంటి వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు ప్రశాంతమైన వాతావరణంలో సంప్రదాయబద్ధంగా ఉన్న ఆటలాడుతూ కుటుంబ సభ్యులతో ఆనందంగా సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆయన మండల ప్రజలకు సూచించారు. ఒకవేళ అలాంటి చర్యలు పాల్పడితే వారిపై పిడి రౌడీషీటర్ కేసులు బనాయించి జైలుకు పంపుతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎక్కడైనా సరే కోడిపందాలు, అసాంఘిక కార్యక్రమాలు కొనసాగిస్తే సమాచారాన్ని 9346917104 అనే నెంబర్ కు సమాచారాన్ని ఇవ్వాలి అని ఆయన కోరారు పండగ వేళ మద్యం సేవించి మహిళల పట్ల గాని యువతలతో దురుసుగా ప్రవరిస్తే తాటతీస్తానని యస్ఐ. సుమన్ తెలిపారు.

## సంక్రాంతి సంబరాలు సంతోషంగా జరుపుకోవాలి - ఎస్సై నాగమధు

కనేకల్ జనవరి 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎస్ఐ నాగ మధు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆనందోత్సహాలతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కనేకల్ ఎస్సై నాగమధుతెలిపారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, నేర నివారణ చర్యలపై ప్రత్యక్ష దృష్టి సారించి తగినఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలుగాలిపటాలు ఎగురవేసేటప్పుడు నైలాన్ లేదా చైనా మంజు వంటి ప్రమాదకర దారాలను వినియోగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇండ్లముందు రా మహిళలు ముగ్గులు వేసే సమయంలో ద్విచక్ర వాహనదారులు సౌండ్ చేసుకుంటూ అసౌకర్యం కలిగించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలు, జూదము వంటి ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగకు ఊర్లకు వెళ్లే వాళ్ళు జాగ్రత్తగా ఉండాలని తప్పకుండా కెమెరాలును ఏర్పాటు చేసుకోవాలని విలువైన వస్తువులను ఇంట్లో పెట్టుకోవద్దని కోరారు. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్కు లేదా దయల్ 100/112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతోనే పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని అన్నారు. పోలీసు వారి నిబంధనలను పాటించాలని, పోలీసువారికి సహకరించాలని కనేకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగమధు కోరుతూ ప్రజలకు కనేకల్ పోలీస్ స్టేషన్ తరపున ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్ట్ టైం ఉద్యోగులకు దరఖాస్తు చేసుకోండి : ఎంఈఓ

కనేకల్లు జనవరి 13 ప్రభుతవార్త

కస్తూర్బా పాఠశాలల్లో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ మరియు ఏపీఎంఎస్ పాఠశాల యందు పార్ట్ టైం టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఒక ప్రకటన తెలియజేశారు. సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు జిల్లా వారిగా సమగ్ర శిక్ష కార్యాలయం ద్వారా నిర్వహించబడుతున్న కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో మరియు ఏపీ ఎంఎస్ పాఠశాలలో ఉన్నటువంటి బోధన బోధనేతర సిబ్బంది పోస్టులకు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. కేజీబీవీలో ప్రధాన వంట మనిషి, సహాయ వంట మనిషి మరియు ఏపీఎంఎస్ పాఠశాల యందు పార్ట్ టైం టీచర్ కొరకు ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు మాత్రమే ఈనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు మండల విద్యా అధికారి కార్యాలయము కనేకల్ నందు దరఖాస్తులను అందజేయాలి తెలిపారు.

## వైభవంగా శ్రీ అచలేశ్వర మండల పూజ



ప్రత్యేక అలంకరణలో శ్రీ అచలేశ్వర స్వామి

హిందూపురం జనవరి 13 ప్రభాతవార్త

పట్టణంలోని టీచర్స్ కాలనీలో నూతనంగా నిర్మితమైన శ్రీ అచలేశ్వర స్వామి దేవాలయంలో మండల పూజాభిషేక వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఆలయం ప్రారంభమై 40 రోజులు ముగిసిన క్రమంలో ఈ కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఐదు అడుగుల ఎత్తున్న శివలింగానికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలను అలంకరించారు. వివిధ దేవతల హోమాలను చేశారు. తదుపరి భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ



పూజల్లో ఆలయ కమిటీ ప్రతినిధులు

కమిటీ ప్రతినిధులు గురు రాజస్వామి, సడియ్యప్పన్, తులసి దంపతులు, సత్యనారాయణ, లక్ష్మణ్, మొదలవారు, ప్రజలు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి ఆలయంలో సంక్రాంతి సంబరాలు

### అలరించిన మహిళల కోలాట ప్రదర్శన

హిందూపురం టౌన్ జనవరి 13 ప్రభాతవార్త



వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, రాజ్యలక్ష్మి మోహన్.

హిందూపురం పట్టణంలోని చారిత్రాత్మక గుడ్డం శ్రీ రంగనాథస్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, రాజ్యలక్ష్మి మోహన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలతో పాటు మహిళల కోలాట ప్రదర్శన అందరిని అలరించింది



కోలాటం ఆడుతున్న మహిళలు

సంక్రాంతి సంబరాల ప్రత్యేకఏర్పాటుతో ఆలయప్రాంగణం అంతా సందడిగా మారింది. సంక్రాంతి సంబరాలలో భాగంగా పిండి వంటలు, రోజ్య ప్రదర్శన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పండుగ అంటే కేవలం వేడుకలు మాత్రమే కాదని మన ఆచారాలను భావితరాలకు అందించే వేదిక అని తెలిపారు. పట్టణ ప్రజలంతా ఐకమత్యంతో ఇటువంటి ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనవరి 20వ తేదీ లోపు కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సిద్ధం చేసుకోవాలి..

కొత్తచెరువు జనవరి 13 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 2024. 25. సంవత్సరం డిసెంబర్ 7వ తేదీ జాతీయ ఉపకార వేతన పరీక్ష (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్) నిర్వహించడం జరిగింది ఈ పరీక్షకు హాజరైన విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఏడవ తరగతి మార్కుల యొక్క ధ్రువీకరణ పత్రాలను ఈనెల 20వ తేదీ లోపు సిద్ధం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు.

## ఉన్నతస్థానంలో ప్రజలకు మరింత సేవలు అందించాలి

### ఆత్మీయ అభినందన సభలో మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, జనవరి 13, ప్రభాతవార్త



ఎస్ఈని సన్మానిస్తున్న మాజీ మంత్రి పల్లె

ప్రజా సేవయే పరమావధిగా ప్రభుత్వ విధుల్లో రాణిస్తే తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సత్య సాయి జిల్లా విద్యుత్ సూపరిండెంట్ గా పనిచేస్తూ సంపత్ కుమార్ ప్రస్తుతం చీఫ్ జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా పుట్టపర్తి సాయి అరామం లో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో మాజీ మంత్రి పల్లె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచి ఎంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా ప్రజలతో ఎంతో ఆప్యాయత కలిగిన వ్యక్తిగా సంపత్ కుమార్ ఉన్నతస్థానంలో ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో రైతులకు సేవలు అందించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సంస్థ ద్వారా రైతులకు వందలాది ట్రాన్స్ఫార్మర్లు ,వ్యవసాయ కనెక్షన్లు సర్వీసుల మెటీరియల్ అందించారని పేర్కొన్నారు. అదే విధంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తిలో రూ.5కోట్లతో విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి బాబా 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారన్నారు. సంపత్ కుమార్ ఇంత స్థాయికి రావడానికి ఆయన సతీమణి సహకారమే కారణం అన్నారు. క్షేత్ర స్థాయి అధికారి నుంచి డీఈ గా ,ఎస్ ఈ గా పనిచేస్తూ ప్రస్తుతం చీఫ్ జనరల్ మేనేజర్ గా సంపత్ కుమార్ ఉన్నతస్థాయికి ఎదగడం ఎంతో అభినందనీయం అన్నారు. సంపత్ ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి, రైతులకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఆర్డీఓ సువర్ణ, సత్యసాయి ,అనంత ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ మోసెస్ ,శేషాద్రి , ఈ ఈ శివరాముడు, డీ ఈ లు , ఏఈఈ లు కూటమి పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ, ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర, శ్రీనివాస్ నాయక్ ,గంగాధర్, యశోద రాయుడు, గంగాధర్ నాయుడు , సురేష్ చౌదరి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ మొరాయించిన బిగ్ క్యాంప్యాక్టర్

### -మరమ్మతులు చేయించడంలో అధికారుల నిర్లక్ష్యం

గుంతకల్లు, జనవరి 13 ప్రభాతవార్త



బస్టాండ్ ఆవరణంలో పార్క్ చేసిన కాంప్యాక్టర్

అసలే పారిశుద్ధ్య కార్మికులు, వాహనాల కొరతతో పట్టణ పారిశుద్ధ్యం అంతంత మాత్రంగా ఉంది. దీనికి తోడు ఉన్న వాహనాలు కుడా పదేపదే మొరాయిస్తుండడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. 4వ డివిజన్ పరిధిలో 16వార్డుల్లోని డంపు బిన్నుల్లో చెత్తను తీసికెళ్లే బిగ్ కాంప్యాక్టర్‌మళ్ళీ మొరాయించింది. దీంతో వాహనాన్ని వారం రోజులుగా ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో వదిలేశారు. సకాలంలో మరమ్మతులు చేయించాల్సిన అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. గత ఏడాది సెప్టెంబర్ నెలలో ఇదే కాంప్యాక్టర్ వాహనం మొరాయిస్తే రెండు మాసాలుగా షెడ్డుకే పరిమితం చేసిన సంగతి తెలిసిందే. ఇలా అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పారిశుద్ధ్యం తీవ్రంగా లోపిస్తోందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనాన్ని అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఏఈ వివరణ :** ఈ విషయంపై ఏఈ ప్రతాప్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా బ్యాటరీల సమస్య వల్ల కాంప్యాక్టర్ వాహనం ఆగిపోయిందన్నారు. మధ్యలో సెలవులు వచ్చినందున ఆలస్యమైందని, రెండు రోజుల్లో అందుబాటులోకి చేస్తామన్నారు.

# నీరు పుష్కలం..వృథా అధికం..!

**- మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో నీటి సమస్య పరిష్కారం - ప్రతిరోజూ నీటి సరఫరాతో ఉరవకొండలో అధికంగా నీటి వృథా**

**- ప్రైవేటు కుళాయిలకు బిరడాలు లేకపోవడంతో ఈ పరిస్థితులు - రోడ్లపైన, మురుగునీటి కాలువల్లో ఏరులై పారుతున్న తాగునీరు**

**- రోజూ కాకుండా రెండు రోజులకొకసారి నీటి సరఫరా చేస్తే మేలు - వృథా కట్టడికి కఠిన చర్యలు తీసుకోకపోతే వేసవిలో ఇబ్బందులు**





ఉరవకొండ పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ డీఈఈ కార్యాలయం , నూతన తాగునీటి పథకం సంప్, పంప్‌హౌస్

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో కుళాయిలకు ప్రతిరోజూ నీటి సరఫరా జరుగుతుండటంతో విలువైన తాగునీటి వృథా అధికమవుతోంది. పట్టణంలో కాలక్రమేనా పబ్లిక్ కుళాయిల సంఖ్య గణనీయంగా తగ్గిపోగా ఇంటింటికీ కుళాయిలు ఏరా ్పటైన క్రమంలో ప్రైవేటు కుళాయిల నుండే నీటి వృథా ఇటీవలి కాలంలో ఎక్కువైంది. నూటికి 90 కుళాయిలకు బిరడాలు (ట్యాపులు) ఏర్పాటు చేసుకోకపోవడంతో నీటి సరఫరా సమయంలో వర్షం కురిసిన తరహాలో ఏ వీధిలో చూసినా రోడ్లన్నీ జలమయమై కనిపిస్తుండగా మరికొన్ని కాలనీల్లో మురుగునీటి కాలువలో తాగునీరు పారుతూ కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ పట్టణంలో దాదాపు 50వేల వరకు జనాభా ఉంటుందని అంచానా. జనాభాకు తగ్గట్టు నీటి వనరులు లేకపోవడంతో మొన్నటి వరకు వారం పదిరోజులకు, పక్షం రోజులకు ఒకసారి, వేసవిలో అయితే ఏకంగా నెలరోజులకు ఒకసారి కూడా నీటి సరఫరా జరిగిన పరిస్థితులు ఉన్నాయి. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ తీసుకొని 21.54 కోట్ల రూపాయల జల్ జీవన్ మిషన్ నిధులతో ఉదిరిపికొండ-ఉరవకొండ తాగునీటి పైప్‌లైన్, ఉరవకొండలో 400కేఎల్ సంపును రికార్డు సమయంలో పూర్తి చేయించడం, స్వచ్ఛమైన నీటిని అందించడానికిగాను నింబగల్లు సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌లో మైక్రో ఫిల్టర్స్ ఏర్పాటు చేయడం, గత ఏడాది జూలై 7న పైప్‌లైన్‌ను ప్రారంభించడంతో పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారమైంది. ప్రస్తుతం పట్టణానికి నింబగల్లు సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ నుండే కాకుండా పీఏబీఆర్‌లోని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం, అదే డ్యాం నుండి ఉదిరిపికొండ నుండి ఉరవకొండకు ఇటీవలి కాలంలో కొత్తగా ఏర్పాటైన పైప్‌లైన్ ద్వారా ప్రతిరోజూ 45 లక్షల లీటర్ల నీటిని 6,000కుపైగా ఉన్న ప్రైవేటు, 30 నుంచి 50 వరకు ఉన్న పబ్లిక్ కుళాయిలకు సరఫరా చేస్తున్నారు. నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్స్, పీఏబీఆర్‌లోని రాపిడ్ స్యాండ్ ఫిల్టర్స్ ద్వారా నీటిని క్రమపద్ధతిలో శుద్ధిచేసి పట్టణంలోని 75శాతం ఏరియాకు ప్రతిరోజూ, 25శాతం ఏరియాకు రోజు విడిచి రోజు స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నారు. అయితే ఎంతో విలువైన తాగునీటి వృథా ఇటీవలి కాలంలో అధికం అవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఒక మనిషికి 55 లీటర్ల లెక్కన జనాభా ప్రాతిపదికన కుళాయిలకు నీటి సరఫరా జరుగుతుండగా నూటికి 80శాతం మంది నీటిని వృథా చేస్తున్నట్లు తెలుస్తోంది. కుళాయిలకు నీటిని సరఫరా చేసిన సమయంలో అవసరం మేరకు నీటిని సంపులు, డ్రమ్ములు, తొట్టెలు, ఇతరత్ర పాత్రల్లో పట్టుకొని మిగిలిన నీటిని వృథాగా రోడ్లు, డ్రైనేజీల్లో వదిలేస్తున్నారు. పట్టణంలో ఇంటింటికీ కుళాయిలు ఉండగా కుళాయిలకు 10 నుంచి 20 రూపాయలు పెట్టి బిరడాలు (ట్యాపులు) ఏర్పాటు చేసుకోకపోవడంతో నీటి వృథా అధికమవుతోంది. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే వేసవిలో నీటి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. గ్రామీణ త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యశాఖ (ఆర్‌డబ్ల్యూఎస్ఎస్) కుళాయిలకు బిరడాలు ఏర్పాటు చేసుకొని నీటిని వృథా చేయకుండా ఎంత అవసరమో అంతే వాడుకోవాలని పదేపదే సూచిస్తున్నా ఎక్కువ మందిలో మార్పు కానరావడంలేదు. పట్టణాన్ని 52 ఏరియాలు విభజించి నీటి సరఫరా చేస్తుండగా ఏ ప్రాంతానికి నీటి సరఫరా జరిగినా నీటి వృథా అధికంగా కనిపిస్తోంది. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు నీటి వృథాను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోకపోతే రాబోవు వేసవిలో గత పరిస్థితులు పునరావృతవ అవుతాయనడంలో ఎలాంటి సందేహం లేదని స్పష్టమౌతోంది.

**నీటి వృథాను అరికట్టడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం:**

ఉరవకొండ పట్టణంలో నీటి వృథాను అరికట్టడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ ఉరవకొండ మండల ఏఈ ఐజయ్య తెలిపారు. ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఇప్పటికే పబ్లిక్ కుళాయిలకు ట్యాపులు, డమ్మీలు (బిరాడాలు) వేశామన్నారు. ప్రైవేటు కుళాయిలకు ట్యాపులు ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీ మైకుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. నీళ్ల వదిలిన సమయంలో ఆయా ఏరియాలకు వాటర్‌మెన్‌లను పంపి ప్రజలకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. కుళాయిలకు ట్యాపులు ఏర్పాటు చేసుకుంటే శుద్ధమైన తాగునీరు వృథాను అరికట్టవచ్చుని ఆయన సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, జనవరి 13 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను మంగళవారం స్థానిక పరిటాల కల్యాణ మండపంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 28వ విడతలో 41 మంది లబ్ధిదారులకుగాను 21.08లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పరిశ్రమల కోసం బలవంతపు భూసేకరణ ఆపాలి

### -కొండూరులో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

లేపాక్షి, జనవరి 13 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

లేపాక్షి మండల పరిధిలోని కొండూరు పట్టు రైతు సంఘం, జలసాధన సమితి ఆధ్వర్యంలో పరిశ్రమల కోసం ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణ ఆపాలని మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు సిద్ధారెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల పేరుతో బలవంతంగా రైతుల భూమిని స్వాధీనపరచుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సచివాలయంలో భూములను సేకరిస్తున్నట్టు నోటీసులు అందించడం న్యాయసమ్మతం కాదన్నారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్న భూమి విలువ ఎంత, ఆ భూముల్లో ఏ పరిశ్రమలు స్థాపిస్తున్నారు, స్థానికులకు ఎలాంటి ఉద్యోగాలు ఇస్తారన్న విషయం తెలపకపోవడం దురదృష్టకరమన్నారు. జలసాధన సమితి నాయకులు చైతన్య గంగిరెడ్డి మాట్లాడుతూ కొండూరుతో పాటు హిందూపురం రూరల్ మండలం మలుగూరు, చలివెందుల తదితర గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులు ఐకమత్యంగా పోరాడాలన్నారు. రైతుల అంగీకారం లేకుండా ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవడం చట్ట విరుద్ధమన్నారు. బలవంతపు భూసేకరణపై రైతులు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు రంగనాయకులు, ఏపి రైతు సంఘ నాయకుడు చలపతి, కొండూరు గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## "శ్రీకృష్ణదేవరాయలు జయంతి ఫిబ్రవరి 16 నే"

### - పునరుద్ఘాటించిన చరిత్ర పరిశోధకుడు మైనాస్వామి

గోరంట్ల, జనవరి 13 ప్రభాతవార్త



స్పష్టం చేస్తున్న మైనాస్వామి

విజయనగర సామ్రాజ్య మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు జయంతిని కొన్ని దశాబ్దాల నుంచి ఫిబ్రవరి 16న మాత్రమే జరుపుకొంటున్నారని, జయంతి విషయంలో సందిగ్ధం అనవసరమని చరిత్రకారుడు మైనాస్వామి పునరుద్ఘాటించారు. మంగళవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 1929 నుంచి ఫిబ్రవరి 16న జరుగుతున్న రాయలవారి జయంతిని, రెండు మూడు సంవత్సరాల నుంచి కొందరు జనవరి 17న, మరికొందరు జనవరి 27న జరిపారని, అయితే 90 శాతం మంది రాయలవారి అభిమానులు, వివిధ సంఘాల వారు, సాహితీ వేత్తలు ఫిబ్రవరి 16న కృష్ణరాయల జయంతిని నిర్వహించారని మైనాస్వామి వివరించారు. సాహితీవేత్తలు కళాకారులైన రొద్దం హనుమంతరావు (విశ్రాంత డిజిపి రొద్దం ప్రభాకరరావు తండ్రి), రొద్దం రాజారావుల నేతృత్వంలో రాయలవారి జయంతి ఉత్సవాలు పెనుకొండ గగన్ మహల్‌లో వైభవంగా నిర్వహించాలని ఫిబ్రవరి 16న నిర్ణయించారు. 1929 నుంచి 1946 వరకు రాయలవారి జయంతి కేవలం ఒకరోజు కాకుండా ఫిబ్రవరి 12 నుంచి 18 వరకు దాదాపు వారం రోజులపాటు పెనుకొండ, లేపాక్షి, చోళసముద్రం, హిందూపురం, అనంతపురం, నంద్యాల తదితరచోట్ల అత్యంత వైభవోపేతంగా జరిపినట్టు "సాధన (స్థాపితం 1926)" పత్రికలో వార్తలు, వ్యాసాలు ప్రచురితమైనట్టు తన పరిశోధనలో తేలిందని చరిత్రకారుడు పేర్కొన్నారు. రొద్దం హనుమంతరావు, రొద్దం రాజారావు, సోమందేపల్లి నారాయణరెడ్డి, గౌనివారిపల్లి రామిరెడ్డి, గాడిచర్లహరిసర్వోత్తమరావు, మాచిరాజు తిమ్మరాజు, కట్టానారాయణయ్య, పాణ్యం వెంకటరమణశాస్త్రి, పప్పూరు రామాచార్యులు (సాధనపత్రిక సంపాదకులు), చిలుకూరునారాయణరావు, శివశంకరపిళ్లై తదితరుల ఆధ్వర్యంలో రాయలవారి జయంతి ఉత్సవాలు గొప్పగా జరిగినట్టు ఆధారాలున్నాయని మైనాస్వామి తెలిపారు. ఇలా ఉండగా శ్రీకృష్ణదేవరాయలు కుమార్తె "మోహనాంగి మరియు ఆమె రాసిన మరీచి పరిణయం" అనేది ఒక కట్టుకథ అని "సమగ్రాంధ్ర సాహిత్యం" సృష్టికర్త ప్రఖ్యాత పరిశోధకుడు డాక్టర్ ఆరుద్ర, "జమీన్ రైతు" పత్రికలో 1975లో రాసిన ఒక వ్యాసంలో స్పష్టంచేశారు. అదే అంశాన్ని ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ 2025లో ముద్రించిన "భువనవిజయం" పుస్తకం 92వ పేజీలో మోహనాంగిని కల్పిత పాత్రగా పేర్కొన్నారని చరిత్రకారుడు చెప్పారు. రాయలవారి జీవితంలో ఫిబ్రవరి 16వ తేదీకి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా ఉదయగిరి దుర్గంపై విజయనగర బావుటా ఎగురవేసిన తరువాత, అక్కడి నుంచి విజయ జ్ఞాపికగా మోసుకొచ్చిన బాలకృష్ణుని సుందర విగ్రహాన్ని హంపిలోని కృష్ణ కోవెలలో రాయలవారు "ఫిబ్రవరి 16న" ప్రతిష్ఠ చేసినట్లు పలు శాసనాలు చెబుతున్నాయని మైనాస్వామి తెలియజేశారు. కనుక కృష్ణరాయల జయంతిని ఫిబ్రవరి 16న జరుపుకోవడం సమంజసం అని ఆయనఅన్నారు. విజయనగర సామ్రాజ్యం మరియు శ్రీకృష్ణదేవరాయలుపై మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నేలటూరు వెంకటరమణయ్య విశేషంగా పరిశోధన చేసి పలు పుస్తకాలు ముద్రించారు.

## సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోండి ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప



ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప

గుడిబండ జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని, గ్రామాలలో జూదం, కోడిపందేలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక కార్యకలాపాలు జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

03ATP13_03ATP13.qxd 13-01-2026 PM 11:12 Page 1



## సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గం : ఎన్‌టిఎ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాల బాటే సరైనదని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్యాజయరాం నాయక్, కాశి రవీంద్రబాబులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు చేతులేదుగా నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఎ జిల్లా నాయకులు రాజు నాయక్, బాలసుబ్రమణ్యం, శరత్ పామర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి ప్రాతినిధ్యాలతో సరి పోవటం లేదని, ఐక్య ఉద్యమ కార్యాచరణే సరైన మార్గం అని వారు తెలియచేశారు. పిఆర్‌సి, పెండింగ్ డిఎలు, డిఎ బకాయిలు, సిపిఎస్ రద్దు, ఇహెచ్‌ఎస్ అమలు వంటి సమస్యల పరిష్కా రానికి నోచుకోవట్లేదని వారు నిరసన తెలియచేశారు. గతంలో లా ప్రభుత్వాలు ఉపాధ్యాయ సమస్యల పరి ష్కారానికి మానవతా దృష్టితో స్పందించే పరిస్థితులు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## సీజనల్ హాస్టల్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని వలస కుటుంబాల పిల్లలు బడిని మానేయకుండా సీజనల్ హాస్టల్ నిర్వహణకు స్వచ్ఛంద సంస్థలు లేదా పొదుపు సంఘాలు దరఖాస్తు చేసుకోవచ్చునని అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష, అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ టి.శైలజా ఒక ప్రకటనలో తెలిపారు. మంజూరైన సీజనల్ హాస్టల్ కుందుర్పి మండలం, ఎనుముల దొడ్డిలో వలస వెళ్లిన కుటుంబాల పిల్లలు 51 మంది బడికి దూరంగా కాకుండా కాలానుగుణ వసతి గృహం నిర్వహణకు అనుమతి వచ్చింది. కాబట్టి ఆసక్తిగల స్వచ్ఛంద సంస్థలు, పొదుపు సంఘాలు ఈ విద్యా సంవత్సరము సీజనల్ హాస్టల్ నడుపుటకు దరఖాస్తు చేసుకోగలరని సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త ఒక ప్రకటన ద్వావరా తెలియజేశారు. ఈ నెల 17లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఎస్వీ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

స్థానిక ఎస్వి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.సి సోమశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ సంక్రాంతి సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే రోజున జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి ఈ పండుగను గురించి ప్రత్యేకంగా వివరించారు. అలాగే కళాశాల వైస్ చైర్మన్ శ్రీ చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ..ఇది పంటల సమృద్ధి, కొత్త ఆరంభాలను సూచిస్తుందని తెలియజేస్తూ మూడు రోజులు జరుపుకునే పండుగ సంబరంగా జరుపుకుంటారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.ఎన్.వి ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ పండుగ వ్యవసాయ ప్రాముఖ్యత, సామాజిక ప్రాముఖ్యత, దేవతలకు కృతజ్ఞతలు తెలిపే పండుగ ఇది అని తెలిపారు. అలాగే తెలుగు శాఖ అధ్యక్షులు డా.ఈ. మురళీధర్ మాట్లాడుతూ.. కొత్త పంటల ఆనందంతో పాటు ప్రకృతిని పెద్దలను గౌరవించడం, కుటుంబ సభ్యులు సాంస్కృతిక ప్రేమను పెంచే ఒక గొప్ప సాంస్కృతిక పండుగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనాథ్ డా.ఎ.అదెప్ప, డా టి.శ్రీనివాసులు, బి.సత్యా రంగారావు తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు బహుమతి ప్రధానం అందజేశారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు - ఉప రవాణా కమిషనర్



బస్సులను పరిశీలిస్తున్న ఉప రవాణా కమిషనర్

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని ఉప రవాణా కమిషనర్ ఎం వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్‌టిజిఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానిటరింగ్ టీం ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## సీజనల్ హాస్టల్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని వలస కుటుంబాల పిల్లలు బడిని మానేయకుండా సీజనల్ హాస్టల్ నిర్వహణకు స్వచ్ఛంద సంస్థలు లేదా పొదుపు సంఘాలు దరఖాస్తు చేసుకోవచ్చునని అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష, అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ టి.శైలజా ఒక ప్రకటనలో తెలిపారు. మంజూరైన సీజనల్ హాస్టల్ కుందుర్పి మండలం, ఎనుముల దొడ్డిలో వలస వెళ్లిన కుటుంబాల పిల్లలు 51 మంది బడికి దూరంగా కాకుండా కాలానుగుణ వసతి గృహం నిర్వహణకు అనుమతి వచ్చింది. కాబట్టి ఆసక్తిగల స్వచ్ఛంద సంస్థలు, పొదుపు సంఘాలు ఈ విద్యా సంవత్సరము సీజనల్ హాస్టల్ నడుపుటకు దరఖాస్తు చేసుకోగలరని సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త ఒక ప్రకటన ద్వావరా తెలియజేశారు. ఈ నెల 17లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 13 ప్రభాతవార్త

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం ఏపీ రాష్ట్ర నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం, ఏపీ అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గోసల నారాయణస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం, ఏపీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ ప్రసాద్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గోవిందరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటరమణ, రాష్ట్ర కార్యదర్శి మర్రి స్వామి, కోశాధికారి ఈశ్వరయ్య, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, మురళీ ప్రసాద్, కమతం ఈశ్వరయ్య, ఆదినారాయణ స్వామి, జనార్ధన్ రెడ్డి, గంగాధర్, బాలముద్దన్న, నాగరాజు, శివయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పండగ సందర్బంగా గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



మాట్లాడుతున్న సిఐ రాజు

కూడేరు, జనవరి 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంతోషంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను జరుపుకోవాలని సిఐ రాజు ప్రజలను కోరారు. గ్రామాలలో ఎవరయినా ప్రజల ప్రశాంతతకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఎక్కడైనా గ్రామాలలో, పేకాట, కోడిపం దేలు వంటి వాటిని నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, గ్రామాలలోని ప్రజలు కూడా వాటిని ప్రోత్సహించందని విలేకరుల సమావేశంలో తెలియ జేశారు. అన్ని గ్రామాల యందు పోలీసులతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పోలీసు ఆదేశాలను ఎవరైనా ధిక్కరిస్తే కేసు నమోదు చేస్తామని విజ్ఞప్తి చేస్తూ మండల ప్రజలకు సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

# రాయలసీమకు నీళ్లు ఎట్లా ఇస్తారో చెప్పండి

## రాయలసీమ జన సంగం( రాజసం) కార్యదర్శి రామాంజనేయులు



మాట్లాడుతున జన సంగం( రాజసం) కార్యదర్శి రామాంజనేయులు

అనంతపురం, జనవరి 13, (ప్రభాతవార్త బ్యూరో)

వెనుకబడిన రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి , సీమ జిల్లాల రైతులకు మేలు చేసేందుకు రాయలసీమకు నీళ్లు ఎలా ఇస్తారో చెప్పాలని రాయలసీమ జన సంఘం కార్యదర్శి రామాంజనేయులు ప్రత్యేకంగా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైయస్ జగన్ తో విభేదాలుంటే ఆయనతో తేల్చుకోవాలని,రాయల సీమ అబివృద్ధి కి స్పందించాలని కూటమి ప్రభుత్వ నేతలకు విజ్ఞప్తి చేశారు.. మంగళ వారం ఆయన ప్రభాత వార్త తో మాట్లాడుతూ.. భారత రాజ్యాంగము ప్రజల కు జీవించే హక్కు ఇచ్చింది. నీళ్ళు లేకుండ ఎలా మనిషి బతుకు తారు? నది జలాలు ఉమ్మడి సొత్తు కాదా? ఒక్కరి కి నికర జలాలు, ఒకరికి మిగులు జలాలు, ఒక్కరికీ వరద జలాలు అంటే న్యాయమా? శ్రీశైలం డ్యాం లోని కింది నీళ్ళు, కోస్తా, తెలంగాణ తీసుకొని, రాయల సీమ మాత్రం తీసుకొంటే తప్పా? అని ఆయన ప్రశ్నించారు.రాయల సీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు జీఓను పూర్తిగా చదవండి. ఎస్ ఆర్ ఎం సి నీ వెడల్పు, జీ ఎన్ ఎస్ ఎస్ కాల్వ ల వెడల్పు చేయడం కూడ ఉంది. రిజర్వాయర్లు కట్టాలి. పంట కాల్వలు తీయాలి అన్నారు .రాయల సీమ ప్రాంతం ను ఎందుకు నాశనం చేస్తారు? పౌర సమాజం పేరు తో ఎందుకు రాయల సీమ పై దాడి చేస్తారు. నిజం గా మీకు రాయల సీమ ప్రజల వలసలు, ఆత్మ హత్యలు, ఎడారి గా మార్పు లు తెలిసి ఉంటే మీకు మనస్సు ఉంటే రాయల సీమ ప్రజలు ఎలా బతకాలో చెప్పండి? మీరు పరిశోధనలు చేసినట్లు చెపుతున్నారు కదా? మాకు నీళ్ళు ఎట్లా ఇస్తా రో చెప్పండి.? అంటూ కూటమి ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు.రాయల సీమ ప్రజలారా తరతరాలుగా మన ప్రాంతం పై దాడి చేస్తున్నారు. శ్రీశైలం డ్యాం కట్టినప్పుడు, లక్షల ఎకరాలు రాయల సీమ భూమి మునిగి పోయింది. కృష్ణా పెన్నా ప్రాజెక్టును తీసుకొని పోయి, నాగార్జున సాగర్ కట్టు కొన్నారు. శ్రీశైలం డ్యాంను వారి విద్యుత్తు అవసరాలకు కట్టు కొన్నారు అయన చెప్పారు. భాష ప్రయుక్త రాష్ట్రాల భావన కోసం రాయల సీమ సంస్కృతి, ప్రాంతం ను నాశనం చేస్తారు. బళ్ళారి, హోసూరు, కృష్ణగిరి, మద్రాసు లాంటివి పోగొట్టు కున్నాం. మన భాష మీద కోస్తా దాడి. మనల్ని ఫ్యాక్షనలిస్ట్ గా ముద్ర వేసి నారు. రాయల సీమ అంటే బాంబులు అని ప్రచారం చేసినారు. తీ. నాగిరెడ్డి, కే . వి.రె డ్డి, మూల నారాయణ స్వామి సినీ పరిశ్రమ కు చేసిన సేవలు తొక్కి పుష్ప సినిమాను రాయల సీమకు సింబాలిక్ గా చూపిస్తు న్నారు. రాయల సీమ ప్రజల మే ల్కొ వలసిన తరణం ఆసన్న మైంది. ఎంతో ఓర్పు ఉంది మనలో. నీళ్ళు ఇవ్వరు. సముద్రంలో నీళ్లు పోవటాని కైన ఇష్టపడుతారే కానీ రాయల సీమ కు నీళ్ళు ఇవ్వరు. రానివ్వరు అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మీకు గోదావరి నదీ ఉంది. తీసుకోండి . కృష్ణా నీళ్ళు మాకు ఇవ్వండి అని అడుక్కున్న ఇవ్వరు. రాయల సీమ వైభవం ను గుర్తు కు తెచ్చుకోండి. ముసుగులు విప్పుదాం. ప్రజా చైత్యం కోసం ముందుకు వెళ్ళుదాము. ప్రతి రాజకీయ పార్టీ నీ నిలేద్దాము. టీడీపీ అయినా, వైసిపి అయినా, బీజేపీ అయినా, కమ్యూనిస్టు పార్టీలు అయినా అడుగు దాము. రైతుల ఆత్మ హత్యలకు, వలసలకు , నిరుద్యోగములకు పరిష్కారం అడుగు దాముఅని ఆయన వెల్లడించారు..

## .గార్లదిన్నెలో సాధారణ సర్వసభ్య సమావేశం

### - గత మూడు నెలల అభివృద్ధి పనులపై సమీక్ష



సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, తహసీల్దార్, ఎంపిడిఓ.

గార్లదిన్నె, జనవరి 13, ప్రభాతవార్త:

గార్లదిన్నె మండల కేంద్రంలో మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గార్లదిన్నె ఎంపీపీ వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సమావేశానికి హాజరయ్యారు.సమావేశంలో గత మూడు నెలల కాలంలో మండలంలో అమలు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిపై అధికారులు సమగ్ర వివరాలు వెల్లడించారు. గ్రామాల్లో చేపట్టిన రహదారి నిర్మాణాలు, తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు, పంచాయతీ రాజ్ పనులు, ఉపాధి హామీ పథకం అమలు పరిస్థితిపై సభ్యులకు వివరించారు. అలాగే విద్య, వైద్య, వ్యవసాయ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, రైతులకు అందించిన సేవలు, ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై విస్తృతంగా చర్చ జరిగింది. పంచాయతీ కార్యదర్శులు తమ తమ గ్రామాలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అవసరాలను సమావేశంలో ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో అభివృద్ధి పను లను మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో గార్లదిన్నె వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, ఎంపిడీఓ ఎం. గోపాల్, తహసీల్దార్ బి. ఈరమ్మ, గ్రామ సచివాలయాల మండల అధికారి ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఖమ్మం జయప్రదం చేయండి..! సిపిఐ రవీంద్ర

### - వందేళ్ల ఘన చరిత్ర కలిగిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ

### - బహిరంగ సభకు భారీగా తరలిరండి





: వేడుకలకు ఆహ్వానిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, జనవరి 13 ప్రభాతవార్త

వందేళ్ల ఘన చరిత్ర కలిగిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని, జనవరి 18న ఖమ్మంలో జరిగే 100 సంవత్సరాల వేడుకల బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ శ్రేణులకు సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు ప్రచారంలో భాగంగా గొంద్ రెడ్డి పల్లిలో విరాళాలు సేకరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.రవీంద్ర మాట్లాడుతూ.. భారతదేశం పురుడు పోసుకోవడంలో, జాతీయ ఉద్యమ పోరాటంలో సిపిఐ కీలకపాత్ర పోషించింది అన్నారు. దున్నేవాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచింది అన్నారు. రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ సిపిఐ ఉద్యమ ఫలితమే అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక, సామ్య వాదం, సామాజిక న్యాయం లాంటి మౌలిక భావజాలం తీసుకురావడంలో కమ్యూనిస్టు పార్టీ కీలకపాత్ర పోషించింది అని దేశ ప్రజలకు ఇదే నేటి రాజ్యాంగ స్ఫూర్తి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల ఐదు వందల మంది ప్రాణాలు అర్పించి 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారు అన్నారు.

రాయలసీమ కృష్ణ జలాల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం, నివేషణ స్థలాలు పక్కా ఇల్లు కోసం అనేక ఉద్యమాలు నిర్మిం చింది అన్నారు. భూస్వాములు, ముఠాతత్వ ఆగడాలు ఫ్యాక్షన్ హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా సిపిఐ అనేక ప్రజా స్వామిక ఉద్యమాలు నిర్మించింది అన్నారు. ఈ సందర్భంగా మతోన్మాద, సామ్రాజ్యవాద, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఆదినారాయణ, సహాయ కార్యదర్శి మల్లన్న, పెద్దయ్య, లక్ష్మీనారాయణ, సిపిఐ కాలనీ శాఖ సహాయ కార్యదర్శి లింగమయ్య, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## పూల ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన టిడిపి నేతలు



పూల ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న దండు శ్రీనివాసులు



పూల ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు గోరంట్ల మారుతినాయుడు

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త

శింగనమల మండల వైసిపి కన్వీనర్ పూల ప్రసాద్ గుండె పోటుతో చికిత్స పొందుతూ మృతి చెందడంతో విషయం తెలుసుకుని, మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి శింగనమల నియోజకవర్గ మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు పూల ప్రసాద్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట టిడిపి నాయకులు దాసరి గంగాధర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బండి పరుశురామ్, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రంలక్ష్మీనారాయణ, మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, చిదంబరదొర, ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి అనిల్‌కుమార్ యాదవ్, బండమీ దపల్లి చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు వీరాంజనేయులు, చెలమయ్య, చిన్న జలాలపురం సుధాకర్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## అర్హత లేని వ్యక్తులు బాధ్యతాయుతమైన స్థానాల్లో కూర్చున్నారు : సరస్వతి నిర్భయానంద స్వామి.



మాట్లాడుతున్న సరస్వతి నిర్భయానంద స్వామి.

నిర్భయ నంద స్వామిని సన్మానిస్తున్న దృశ్యం. బళ్లారి జనవరి 13 ప్రభాతవార్త: మన దేశ ప్రతిభావంతులకు సరైన వేదిక మరియు శిక్షణ ఇవ్వాలి, మన వారసత్వం గురించి మనం గర్వపడాలి, నాకు కొంత అధికారం ఇస్తే, మన సంస్థల మాదిరిగానే విద్య నాణ్యతను మెరుగు పరచగలను అని సరస్వతి నిర్భయానంద స్వామి అన్నారు. కర్ణాటక వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఈరోజు నగరంలోని పత్రికా భవన్‌లో నిర్వహించిన సంభాషణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియా ప్రశ్నలకు సమాధానమిచ్చారు,మన దేశంలో ప్రస్తుత విద్యా విధానం ఫలితాల కోసం ఉంది కానీ జీవిత ఆలో చనను నేర్పదు. వివేకానంద ఉపన్యాసాలను మరింత అమలు చేయాల్సిన అవసరం ఉంది.అర్హత లేని వ్యక్తులు బాధ్యతాయుతమైన స్థానాల్లో కూర్చున్నారు, అందుకే ఇక్కడ విద్యా వ్యవస్థ దిగజారింది. భారతీయుల మేధో శక్తి పెరిగింది, కానీ వారికి సరైన బోధన మరియు మార్గదర్శకత్వం అవసరం అని ఆయన అన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. వీరభద్ర గౌడ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాల్గొన్న అసోసి యేషన్ సభ్యులందరూ గౌరవనీయులైన సర్‌ను సత్కరించారు మరియు గౌరవించారు.

## నాణ్యత లేని రోడ్డు పనులకు తగిన చర్యలు తీసుకోవాలని కోరిన బాపూజీ నగర్ వెంకటేష్.



మాట్లాడుతున్న వెంకటేష్.

బళ్ళారి జనవరి 13 ప్రభాతవార్త:

బాపూజీ నగర్ సర్కిల్ నుండి పాత్రా బుదిహాల్ రోడ్డులోని వంతెన వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత లేకుండా ఉన్నాయని, అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని నాణ్యమైన పనులు చేపట్టేలా ఆదేశించాలి.ఫిబ్రవరి 24, 2022న ప్రారంభమైన ఈ పనులు చాలా సంవత్సరాలుగా పూర్తి కాలేదని, ఇప్పటికీ నిలిచి పోయాయని కాంగ్రెస్ నాయకుడు బాపూజీ నగర్ వెంకటేష్ మరియు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓపెన్ డ్రెయిన్లు మరియు అసంపూర్ణ రోడ్డు పనుల కారణంగా ప్రజలు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. బాపూజీ నగర్ నుండి ఆంధ్రాల్ బ్రిడ్జి రోడ్డులో జరుగుతున్న పనుల గురించి పిడబ్ల్యుడి విభాగానికి అనేకసార్లు మౌఖికంగా ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి స్పందన లేదా చర్య తీసుకోలేదు. ప్రజల భద్రతను నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్లపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలినీ తెలియజేశారు.

## బ్యానర్ అల్లర్లను ఖండిస్తూ జనవరి 17న బళ్లారిలో నిరసన సమావేశం..



సమావేశంలో మాట్లాడుతున్న గాలి జనార్ధన్ రెడ్డి

బళ్లారి జనవరి 13 ప్రభాతవార్త:

జనవరి 01న జరిగిన దాడికి సంబంధించి జనవరి 17న నిర్వహించనున్న భారీ నిరసన ర్యా లీకి సంబంధించి శాసనమం డలి చీఫ్ విప్ ఎన్వీ రవికుమార్ నేతృత్వంలో బళ్లారిలోని బిజెపి జిల్లా యూనిట్‌లో ప్రాథమిక సమావేశం జరిగిందని మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జి. సోమశేఖర్ రెడ్డి, శాసనమం డలి సభ్యుడు వై.ఎం. సతీష్, రాష్ట్ర కార్యదర్శులు కె.ఎస్. దివాకర్, జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ మోకా, మున్సిపల్ అధ్యక్షుడు వెంకటరమణ, సపాయి కర్మచారి నిగమ్ మాజీ అధ్యక్షులు హనుమంతప్ప, రామలింగప్ప, డాక్టర్ మహిపాల్, పార్టీ ఆఫీస్ బేరర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూల ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన దాసరి వెంకటరమణ



పూల ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న దాసరి వెంకట రమణ

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త

గుండెపోటుతో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తెల్లవారు జామున మృతి చెందిన వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనరన్ పూల ప్రసాద్‌ను మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామా నికి చెందిన వైసిపి నాయకులు దాసరి వెంకటరమణ పూల ప్రసాద్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఎంఆర్పి కంటే అధిక ధర వసూలుపై ఆరోపణలు

### ఎంఆర్పి కంటే ఎక్కువ వసూలు మద్యం దుకాణంలో అక్రమ దందా



కల్లూరుఆర్ఎస్ గ్రామంలోని వైన్స్ మద్యందుకాణం దృశ్యం

గార్లదిన్నె, జనవరి 13,ప్రభాతవార్త: గార్లదిన్నె మండలంలోని కల్లూరు ఆర్ ఎస్ గ్రామంలో ఉన్న మద్యందుకాణంలో మద్యం బాటిళ్లను ఎంఆర్పి ధర కంటే అధికం గా విక్రయిస్తున్నట్లు ఆరోపణ లు వెల్లువెత్తుతున్నాయి. క్వార్టర్ మద్యం బాటిల్‌పై ఎం ఆర్పి ధరకు అదనంగా రూ. 20 వర కు ఎక్కువగా వసూలు చేస్తూ వినియోగదారులను దోపిడీ చేస్తున్నారని స్థానికులు వాపో తున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయించాల్సి ఉండగా, నిబంధనలను బేఖా తరు చేస్తూ అక్రమంగా అదనపు సొమ్ము వసూలు చేస్తున్నారని ఆరోపి స్తున్నారు. ఈ విషయాన్ని అధికారులు వెంటనే పరిశీలించి సంబంధిత మద్యం దుకాణంపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## వ్యాక్సిన్ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) గురించి సమాచారం ఇవ్వండి DHO డాక్టర్ యల్లా రమేష్ బాబు.




బళ్లారి జనవరి 13 ప్రభాతవార్త:

బళ్లారి జిల్లాలో, 9 నుండి 14 సంవత్స రాల మధ్య వయస్సు గల పాఠశాల బాలికలకు ఉచిత హ్యూమన్ పాపిల్లో మా వైరస్ (బీశిజు) వ్యాక్సిన్ గురించి నేటి నుండే పాఠశాల స్థాయిలో విస్తృ తమైన సమాచారం అందించాలని జిల్లా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ అధికారి డాక్టర్ యల్లా రమేష్ బాబు అన్నారు.మంగళవారం నగరంలోని జిల్లా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ అధికారి కార్యాలయ హాలులో బీశిజు వ్యాక్సిన్‌పై జరిగిన శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడారు. గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేతమైన చర్య తీసుకుందని, ఇది బాలికల జీవితాల్లో తీవ్రమైన సమస్యలను కలిగించడమే కాకుండా జీవితాంతం బాధలకు దారితీస్తుందని, దీనిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా, జిల్లా ఆర్‌సిహెచ్ అధికారి డాక్టర్ హనుమంతప్ప, ఎస్ఎంఓ డాక్టర్ శ్రీధర్, బిఎంసిఆర్‌సి ప్రసూతి వైద్యుడు డాక్టర్ వీరేంద్ర కుమార్, జిల్లా సర్వేయర్ డాక్టర్ మరియంబి, జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ ఇంద్రాణి, జిల్లా నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ కంట్రోల్ అధికారి డాక్టర్ వీరేంద్ర కుమార్, తాలూకా ఆరోగ్య అధికారులు డాక్టర్ భరత్, డాక్టర్ అరుణ్ కుమార్, జిల్లా ఆరోగ్య విద్య అధికారి ఇన్‌ఛార్జి ఖుర్షీద్ బేగం, డిఎన్ఓ గిరీష్, పిల్లల వైద్యులు, ప్రసూతి వైద్యులు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

## అనంతపురంలో దౌర్జన్య కాండ

( మొదటి పేజీ తరువాయి ) గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. అక్కడున్న వాచ్ మెన్ మంటల్ని చూసి అప్రమత్తమయ్యారు. వెంటనే ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. బయట ఉన్న ఆటోను కూడా కాల్చివేసే ప్రయత్నం జరిగినట్టు తెలుస్తోంది. సుమారు 5లక్షల వరకు నష్టం వాటిల్లిందన్న నంబూరి వెంకటరమణ చెబుతున్నారు. ఇది షార్ట్ సర్క్యూట్ వలన కలిగిన ప్రమాదం కాదని..కుట్రపూరితంగానే జరిగిందని చెప్పారు. తనకు మద్యం దుకాణం తగిలినప్పుడే ఎమ్మెల్యే సన్నిహితుడు గంగారం తనను బెదిరించారని, డబ్బులు కోసం డిమాండ్ చేస్తున్నారని, ఎమ్మెల్యే వర్గీయుల పని అని మద్యం దుకాణం యజమాని నంబూరి వెంకటరమణ చెబుతున్నారు.. టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, మంత్రి లోకేష్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని , హార్డ్ డిస్క్ చూస్తే ఇది ఎవరి పని అని తెలుస్తుందని చెప్పారు. అయితే మద్యం దుకాణం పై దాడి కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి వర్గీయుల దాడి చేశారని పోలీసు ఉన్నతా ధికారులకు బాధితులు చెప్పినట్లు సమాచారం. మద్యం దుకాణాము నిర్వహణకు సంబంధించి ఎమ్మెల్యే వర్గీయులు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.. ఈ సంఘటనపై కూడా పోలీసు అధికారులు సీసీ ఫుటేజులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నా రు. అనంతపురంలో వరుస సంఘటనలు చర్చనీయాంశంగా మారాయి. అయితే ఎమ్మెల్యే వర్గీయులు మాత్రం ఈ సంఘటనలతో తమకు సంబంధం లేదని, అనవసరంగా కొందరు టిడిపి నాయకులు కుట్ర చేస్తున్నారని, దుష్ప్రచారం చేస్తున్నారని చెబుతున్నారు. టిడిపి నేత గంగారం బెదిరించారు అంటున్న బాధితులు.... అనంతపురం నగరంలోని రుద్రంపేట బైపాస్ వద్ద ఉన్న ఎగ్జిబిషన్ నిర్వాహకులపై దాడి చేసిన సంఘటన రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనంగా మారింది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రధాన అనుచరుడు గంగారం వర్గీయులు ఎగ్జిబిషన్ వద్ద బీభత్సం సృష్టించారు అని ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫకృద్దీన్ జిల్లా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో రాత్రి 8గంటల సమయంలో 10మంది వ్యక్తులు మద్యం సేవించి ఎగ్జిబిషన్ వద్దకు వచ్చారని.. అక్కడ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. ఎగ్జిబిషన్ సిబ్బంది అడ్డుకున్నారన్నారు. ఈ క్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులపై దాడికి పాల్పడ్డారు. ఫోన్ ద్వారా ఎమ్మెల్యే అనుచరుడు గంగారాంతో ఫోన్ లో మాట్లాడించగా గంగారాం కూడా దుర్భాషలు ఆడారని ఎగ్జిబిషన్ ఓనర్ ఫకృద్దీన్ అన్నారు. ఆ తర్వాత హరి, సాంబ, ఎమ్మెల్యే గన్ మెన్ షెక్షావలి వచ్చి దాడి చేశారన్నారు. సోమవారం ఉదయం కూడా ఎమ్మెల్యేతో మాట్లాడుకోవాలని బెదిరిస్తున్నారన్నారు. తాను గత కొన్నేళ్లుగా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నా ఎప్పుడూ ఇలాంటివి చూడలేదన్నారు. గత ఏడాది కూడా ఎమ్మెల్యే వర్గీయులు 10లక్షలు డిమాండ్ చేశారని.. ఈ ఏడాది కూడా 10లక్షలు డిమాండ్ చేస్తున్నట్టు ఫకృద్దీన్ వాపోయారు. తాను ఎన్ని ఏళ్ళుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నానని, గత కార్పొరేషన్ ఎన్నికల్లో ఒక డివిజన్ కు పోటీ పోటీ చేశానని, ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా దగ్గుపాటి విజయం కోసం పని చేశారని ఎగ్జిబిషన్ నిర్వాకుడు ఫక్రుద్దీన్ చెబుతు న్నారు.. అయితే అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటిని రాజకీయంగా దెబ్బతీయడానికి గత కొన్ని రోజులుగా కుట్రలు జరుగుతున్నాయని అనం తపురం అర్బన్ టీడీపీ నాయకులు చెబుతున్నారు. మొన్నటి రోజు రాత్రి ఎగ్జిబిషన్ నిర్వాహకులే మూకుమ్మడిగా గురు అనే వ్యక్తిపై దాడి చేశారని.. వారి కేసు నమోదమవుతుందన్న భయంతో రివర్స్ డ్రామా ఆడారన్నారు. మాపార్టీలో కొందరు నాయకులు వెనకుండి ప్రోత్సహిస్తున్నా రన్నారు. ఫక్రుద్దీన్ చదివిన స్క్రిప్ట్ వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసు అని, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి, ఆయన ఎదుగుదలను చూసే ఇలా చేస్తున్నారని.. పార్టీ అధిష్టానం ప్రతిదీ గమనిస్తోందన్నారు.

**ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION : ANANTHAPURAMU.**

**"e-procurement tender notice**

**"e-procurment Notice No. EE/APEWIDC/ANTP/NIT/2025-26, Dt: 13.01.2026**

Tender NIT No's.**138 to 175/EE/APEWIDC/ANTP/AE/2025-26, Dt:13.01.2026.** Tenders are invited for various works (23 No's) in this Division **Est. cost Rs.1.00 Lakh to 40.00 Lakhs.** Start date of tender: **17.01.2026** at 3:00 P.M and last date and time for receipt of tender: **21.01.2026** at 04:30 P.M. Further detail can be seen at e-procurement market place at. ***https://tender.apeprocurement.gov.in***

Sd/- **EXECUTIVE ENGINEER,APEWIDC, ANANTHAPURAMU**

# రంగవల్లులతో సంక్రాంతికి మరింత శోభ ! ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం జనవరి 13 ప్రభాతవార్త

"సంక్రాంతి అంటేనే..! సంతోషం, సంబరం, లక్ష్మీదేవి తాండవ మాడే సందర్భమని" ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర పండుగ సందర్భంగా రాయదుర్గం సోదర సోదరీమణులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్, మెప్మా సిబ్బంది సహకారంతో రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పోటీల సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ, రాయదుర్గం పట్టణంలో అక్క చెల్లెళ్లు అందరికీ ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీకి మంచి స్పందన లభించిందన్నారు. తక్కువ సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించినా 150మంది భాగస్వాములు కావడం చాలా ఆనందదాయకమన్నారు. వచ్చే సంవత్సరాల్లో మరింత విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. ఈ సంతోషంలో ఎంత ఎక్కువ మంది పాల్గొంటే అంత ఎక్కువ ఆనందమేస్తుందన్నారు. గతంలో కూడా సంక్రాంతి సంబరాల పేరుతో అనేక వినూత్నమైన కార్యక్రమాలు రాయదుర్గంలో నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జానపద కళారూపాల ప్రదర్శన, భువన విజయం, శతావధానం, తోలుబొమ్మలాట ఇక్కడ నిర్వహించామన్నారు. వాటితో పాటు శ్రీనివాస కళ్యాణం లాంటి పవిత్రమైన భక్తి కార్యక్రమాలు చేశామన్నారు. ఈ కొత్త సంవత్సరం ముగ్గుల పోటీలతో ప్రారంభం చేశామని, రానున్న సంవత్సరాల్లో మరిన్ని భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సంక్రాంతి సంబరాలు చేస్తామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి సహకరించిన ఐసిడిఎస్ అధికారిణీ పద్మావతి, మెప్మా అధికారి నారాయణరెడ్డి వారి సిబ్బందికి, పాల్గొన్న మహిళామణులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు కాలవ ఫౌండేషన్ తరఫున ఎమ్మెల్యే తనయుడు కాలవ భరత్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంత రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, రూరల్ కన్వీనర్ హనుమంతు, నాయకులు టంకశాల హనుమంతు, పోరాలు పురుషోత్తం, ఇనాయత్, బండి భారతి, ప్రశాంతి, పద్మజ, సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల విజేతలకు మెమెంటోళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలువ

# భూ వివాదాలతో తమకు ఎలాంటి సంబంధం లేదు

## - తప్పు చేస్తే ఎవరినైనా తాట తీస్తాం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో ఇటీవల భూ కబ్జాలు, భూ వివాదాలలో తమ గుమ్మనూరు కుటుంబానికి గాని, తమ కార్యకర్తలకు గానీ ఎలాంటి సంబం ధం లేదని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. ఎవరైనా తమ పేరు వాడుకుని ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే వారి తాట తీస్తానని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యా లయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేమతాబాద్‌కు చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి ఎనిమిది సంవత్సరాల కిందట తన భార్యతో విడిపోయాడని ఆయన తన ఆర్థిక అవసరాల మేరకు తన భూమిని అమ్ముకున్నాడన్నారు.

ఈ వ్యవహారంలో తమ కుటుంబానికి, తమ కార్యకర్త లకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వివరించారు. అదేవిధంగా వాసు అనే రైల్వే కానిస్టేబుల్‌కు తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆయన కొంతమందితో కలిసి భూకబ్జాలకు పాల్పడుతున్నాడని తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఇటీవల అనంతపురం రోడ్డులో ఉన్న స్థలాన్ని కబ్జా చేసేందుకు విఫలయత్నం చేశాడని విమర్శించారు. సదరు స్థలం ఆర్అండ్‌బి శాఖకు సంబంధించినదని పోలీసులు రెవెన్యూ శాఖ మున్సిపల్ అధికారులు నిర్ధారించి అక్కడ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే బీసీలను అణిచివేసే రీతిన మీడియా వ్యవహరించడం తగదన్నారు. ఒకరోజు విమర్శించడం మరుసటి రోజు సమర్థించడం సమంజసం కాదన్నారు. పెత్తందారులు మాత్ర మే రాజకీ యాలు చేయాలా, బీసీ కులం వాల్మీకులను అణచివే స్తారా అంటూ ఆయన ప్రశ్నిం చారు. మాపై ఏదైనా ఆరోపణలు వస్తే మమ్మల్ని అడగం డి వాస్తవాలు వివరిస్తా మని ఆయన తెలిపారు. ఎవరు తప్పు చేసి న తమ పార్టీ వారు అయిన ప్పటికీ సహించే ప్రసక్తే లేదని వారు ఎవరైనా సరే తాట తీస్తానని ఆయన తీవ్రస్థా యిలో హెచ్చరించారు. తమ కుటుంబానికి నియోజకవర్గంలో వున్న ఆదరణ చూసి సహించలేక కొంత మంది తమ పేరు చెప్పుకుని ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని ఆయన పేర్కొ న్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో నియోజక వర్గం లో 800 కోట్ల రూపాయల అంచనాతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆయ న వివరించారు. 350 కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం, 250 కోట్లతో తాగునీటి ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి పనులు తదితర పనులు చేపట్టామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మార్కెట్ యార్డు చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, పార్టీ కన్వీనర్ లక్ష్మిరంగయ్య, న్యాయవాది సోమశే ఖర్, ఎంపిటిసి నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాం

# స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ ఊసే ఉండదు

## - సొంత నాయకులకు కూడా ఆ పార్టీపై విశ్వాసం లేదన్న పరిటాల సునీత - వైసీపీ నుంచి టీడీపీలో చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు - సాదరంగా స్వాగతం పలిన ఎమ్మెల్యే సునీత

రామగిరి, జనవరి 13 ప్రభాతవార్త

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ ఊసే ఉండదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల గ్రామా నికి చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు 17కుటుంబాల వారు వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ విధానాలు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీరు నచ్చక టీడీపీలో చేరామని వారు తెలిపారు. ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓవైపు అభివృద్ధి, ఇంకో వైపు సంక్షేమాన్ని అందిస్తోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తున్నా యన్నారు. వైసీపీ మోసపూరిత విధానాలతో ప్రజలే కాకుండా ఆ పార్టీ నేతలు కూడా విసిగిపో యారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితి ఉండదన్నారు. ప్రజలంతా కూ టమి పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# పూల ప్రసాద్ మృతి వైఎస్ఆర్‌సిపికి తీరని లోటు

## - మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త

శింగనమల మండల వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ గుండె పోటుతో చికిత్స పొందుతూ గత రాత్రి మృతి చెందడం అత్యంత బాధాకరమని, మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త డా.సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, కళ్యాణ దుర్గం సమన్వయ కర్త తలారి రంగయ్యతోపాటు పలువురు వైసిపి నేతలు మంగళవారం గ్రామానికి చేరుకుని పూల ప్రసాద్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పూల ప్రసాద్ కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటా మన్నారు. అనంతరం వారందరూ పూల ప్రసాద్ అంత్యక్రియల్లో పాల్గొ న్నారు. అనంతరం పూల ప్రసాద్ పార్టీకోసం చేసిన సేవలను మరువలేమని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. వారితోపాటు వైఎస్ఆర్‌సిపి నాయకులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, దాదా గాంధీ, గార్లదిన్నె నారాయణరెడ్డి, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, కనంపల్లి నరేంద్రరెడ్డి, గార్లదిన్నె సుధాకర్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, విష్ణునారా యణ, పుట్లూరు మహేశ్వం రెడ్డి, బాట్ల కొత్తపల్లి నాగలింగారెడ్డి, తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, బండి లలితా కళ్యాణి, గురుమూర్తిరెడ్డి చెన్నంపల్లి శ్రీకాం త్‌రెడ్డి, డా.శివశంకర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పూల ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న డా.సాకే శైలజానాథ్



ఆలూరు సాంబశివారెడ్డితో మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

# పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

## టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే రాజు - 142 మందికి 34,679,37 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మడకశిర టౌన్ జనవరి 13 ప్రభాతవార్త

మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆసుపత్రి బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న 142మందికి 34, 678,37 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పంపిణీ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారనుంది, ప్రజలు ఆరోగ్య సమస్యల పట్ల ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికి సకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరు కావడం జరుగుతుందన్నారు, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు పెద్ద ఎత్తున మడకశిర నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది , వైసిపి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి ని వైసిపి నాయకులు నిర్వీర్యం చేసి పేద ప్రజలను ఆదుకోకుండా ధనార్జనే ధ్యేయంగా పనిచేయడం జరిగింది. ఆ విధంగా కాకుండా కూటమి ప్రభు త్వంలో ఆసుపత్రి చికిత్స చేయించుకొని అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్య మంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికీ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకున్న లబ్ధిదా రులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి వర్యులు లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్ స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి గారికి సకాలంలో చెక్కు లను పంపిణీ చేసి మమ్ములను ఆదుకున్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు సింగల్ విండో అధ్యక్షులు అన్ని మండల కన్వీనర్లు చైర్మన్లు నాయకులు పాల్గొన్నారు.



చెక్కుల పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

# 850 మీటర్ల తీగల చోరీపై ఫిర్యాదు

## - కేసు నమోదు..దర్యాప్తు ముమ్మరం - పోలీసుల అదుపులో నలుగురు అనుమానితులు

యాడికి(తాడిపత్రి), జనవరి13, ప్రభాతవార్తః యాడికి మండలంలోని రాయలచెరువు, చందన పరిసర ప్రాంతాల్లో తరచుగా మోటార్ల తీగల చోరీపై అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. జనవరి 2025 నుంచి జనవరి 2026 మధ్య కాలంలోనే 9 పర్యాయాల్లో మొత్తం 850 మీటర్ల మేర తీగలు చోరీ చేసినట్లు గణపర్తి గోపాల్ మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. తన పొలంలోని 150 మీటర్ల తీగతో పాటు పరిమి చరణ్‌కు చెందిన 450 మీటర్లు, వేలూరు జగదీశ్వరనాయుడుకు చెందిన 110 మీటర్లు, దైవాలమడుగు సుబ్బారెడ్డికి చెందిన 60 మీటర్లు, దైవాల మడుగు మద్దా వెంకటరెడ్డికి చెందిన 80 మీటర్ల తీగల వంతున మొత్తం 850 మీటర్ల తీగలను చోరీ చేసినట్లు, దాని విలువ సుమారు రూ. 1,10,500 లు ఉంటుందని గణపర్తి గోపాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నా డు. జనవరి 2025 నుంచి జనవరి 2026 వరకు తమ అయిదుగురి పొలాల్లో జరిగిన చోరీల విషయంపై చర్చించుకొని మంగళవారం ఫిర్యాదు చేసినట్లు, చోరులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీ సులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ విషయంపై ముమ్మర దర్యాప్తు చేపట్టిన సీఐ శ్రీనివాసులు రాయలచెరువు, చందన, క్రిష్టిపాడు గ్రామాలకు చెందిన నలు గురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. విచాణానంతరం బుధవారం పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు సీఐ తెలిపారు.

**అనుమానితుల బంధువుల ఆందోళన :** రైతులతో నిత్యం కలసి ఉంటూ వారి మరమ్మతుల పనులు చేపట్టే మెకానిక్‌లు కూడా ఈ అనుమానితుల్లో ఉండటంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చెందు తున్నారు.వారి వద్ద రిపేరీల అనంతరం పోగయ్యే వృథా తీగలను అమ్ముకోవడంపై అనుమానించి పోలీసులు అదుపులోకి తీసుకోవడంపై వారు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరి ఒత్తిడి వల్లనో తమవారిని అదుపులోకి తీసుకొని అనవసరంగా కేసుల్లో ఇరికిస్తున్నారేమోననే అనుమా నాలను అనుమానితుల బంధువులు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు పారదర్శకంగా విచారించి తమకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందని, లేకపోతే చట్టపరంగానే పోరాడతామని పోలీసు స్టేషన్ వద్ద మంగళవారం పెద్ద ఎత్తున పోగైన అనుమానితుల బంధువులు తెలిపారు.

# సత్యసాయి క్రీడోత్సవాల్లో బైక్ స్టంట్‌తో ఆకట్టుకున్న మడకశిర విద్యార్థిని నాగ అంజలి

మడకశిర టౌన్ జనవరి 13 ప్రభాతవార్త

మడకశిరకు చెందిన నాగ అంజలి, బెంగళూరు వైట్‌ఫీల్డ్‌లోని శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అనస్తీషియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థిని. శ్రీ సత్యసాయి సంస్థల ఆధ్వర్యంలో పుట్టపర్తిలోని హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన వార్షిక క్రీడోత్స వాలు-2026 సందర్భంగా ఐదుగురు బాలికలతో కలిసి బైక్‌పై ప్రయాణిస్తూ చేసిన ప్రత్యేక స్టంట్‌తో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సాహస ప్రదర్శ నకు క్రీడోత్సవాలకు హాజరైన ప్రముఖులు, అతిథులు, ప్రేక్షకుల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు లభించాయి. ఈ స్టంట్ ద్వారా నాగ అంజలి తన సమతు ల్యత, ధైర్యం, క్రమశిక్షణతో పాటు జట్టు సమన్వయాన్ని ప్రతిభావంతంగా ప్రదర్శించింది. సత్యసాయి క్రీడోత్సవాల్లో ఈ ప్రదర్శన ప్రధాన ఆకర్షణగా నిలిచింది.నాగ అంజలి క్రీడలతో పాటు సంగీత రంగంలోనూ ప్రతిభావంతురాలు. ఆమె ఒక నైపుణ్యవంతమైన వేణు వాయిద్య కళాకారిణి ఫ్లూట్ ప్లేయ ర్గా గుర్తింపు పొందింది. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులు సాధించడంతో పాటు, అనేక సంగీత కచేరీల్లో పాల్గొ ని తన ప్రతిభను చాటుకుంది. నాగ అంజలి మడకశిరకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, డెక్కన్ క్రానికల్ ప్రత్యేక ప్రతినిధి నాగభూషణం సతీమణి సుధ ఏకైక కుమార్తె.ఈ ఘనతతో నాగ అంజలి మడకశిరకు గర్వకారణంగా నిలిచి, యువతులకు బహుముఖ ప్రతిభతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తోంది.



క్రీడోత్సవాల్లో బైక్ స్టంట్‌తో ఆకట్టు కున్న విద్యార్థిని నాగ అంజలి

# అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి

## సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రిసత్యకుమార్

ధర్మవరంటౌన్,జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ రోజు అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా దూరంగా ఉండాలని రాష్ట్ర వైద్యఆ రోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదా నంలో బుధ,గురువారాల్లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలుసంప్రదాయ క్రీడల పోటీలు కార్యక్రమానికి సంబందించిన ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం మంత్రిసత్యకుమార్ పరిశీలించారు.

బోగిమంటలు, పాలపొం గు లు, హరిదాసు, గంగిరెద్దు ప్రదర్శనలు, ఎద్దులబండ్ల ప్రదర్శనలు, గ్రామీ ణ కుటీరాల ఏర్పాటు, ముగ్గులపోటీలు, కీలు గుర్రాలు. గురవయ్యలు,, రాతి దూలం, కోడిపందెలు, ఇసుక సంచులాట తదితర గ్రామీణ సంప్రదాయాలకు సంబంధించిన స్టాళ్లను సందర్శించి నిర్వాహకులకు అవసరమైన సూచనలుచేశారు. అన్ని ఏర్పాట్లు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అదికారు లను మంత్రి ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు, జింకా చంద్ర, ఓబు లేసు, శ్యామ రావు, సోము నాయక్, లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు



సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రిసత్యకుమార్ యాదవ్

# ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షుడు రాజీనామా

రాయదుర్గం జనవరి 13 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణం ప్రసిద్ధి చెందిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయం ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల వెంకటేశులు తన అధ్యక్ష పదవీక రాజీనామా చేశారు నూతన అధ్యక్షుడిగా 4 నెలల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన గాజుల వెంకటేశులు రాజీనామా చేయడంతో పట్టణంలో రాజకీయ నాయకులు ప్రముఖులు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. గాజుల వెంకటేశ్వర్లును రాజీనామాకు కారణాలు ఏమని ప్రశ్నించగా రాజీనామా చేయమన్నారు చేసేసాను అన్నారు ఈ విషయమై వార్త సంప్రది ంచగా రాజీనామా చేయమన్నారు చేసేసాను ఇతర కారణాలు ఏమీ లేవు అన్నారు అనంతరం తనకు వ్యాపారవేత్త ఆరోగ్యరీత్యా అధ్యక్ష పదవేరే కారణాలు ఉన్నట్లు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ విషయం పై ఎండోమెంట్ అధికారి నరసింహారెడ్డి వివరణ కోరగా రాజీనామా ఇచ్చేందుకు వచ్చిన మాట వాస్తవం అని ఆ సమయంలో నేను లేన న్నారు అనంతరం గోదాదేవి కల్యాణం వరకు ఆగమన్నామని సమాచారం.



ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల వెంకటేశులు

# పూల ప్రసాద్ మృతిపట్ల దిగ్బ్రాంతి వ్యక్తం చేసిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జనవరి 13 ప్రభాతవార్త

శింగనమల వైసిపి మండల కన్వీనర్, తన మిత్రుడు పూల ప్రసాద్ మృతిపట్ల వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. గుండెపోటు చికిత్స పొందుతూ గత రాత్రి పూల ప్రసాద్ మృతి విషయం తెలిసిన వెంటనే శింగనమల గ్రామానికి చేరుకుని ఆలూరు సాంబశివారెడ్డి పూల ప్రసాద్ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళథులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పూల ప్రసాద్ కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

అనంతరం తన స్నేహితుడి అంత్యక్రియల్లో ఆయన పాల్గొన్నారు. ఆయనతోపాటు మాజీ నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు మాజీ సింగిల్ విండో అద్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, బండి లలితా కళ్యాణి, కనంపల్లి నరేందర్‌రెడ్డి, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, ఎల్.రాజు, శేఖర్‌రెడ్డి, ఆలూరు ఎరిస్వామిరెడ్డి, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, రాజమోహన్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



పూల ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

# పొలాల్లో సంక్రాంతి శోభ

## - రైతులు, కూలీలతో సరదాగా గడిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత - రైతుల పొలాలకు వెళ్లి అనపకాయలు కొన్న ఎమ్మెల్యే

రామగిరి, జనవరి 13 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలోని రైతుల పొలాల్లో సంక్రాంతి శోభ కనిపిస్తోంది. రైతులు పండించిన పంటను మార్కెట్‌కు తరలిస్తూ బిజీబిజీగా కనిపించారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగలో భాగమైన అనపకాయల తోటలు రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఎమ్మెల్యే సునీత పండుగ సందర్భంగా రైతుల పొలాల వద్దకు వెళ్లి వారిని పలుకరించారు.

గంగంపల్లి దగ్గర రైతు కురుబ లక్ష్మన్న పొలానికి వెళ్లి అక్కడ అనపకాయలు కొన్నారు. రైతులతో పంట దిగుబడులు, ధరలు గురించి ఆరా తీశారు. మరోవైపు కూలీలతో కూడా మాట్లాడు తూ పంటను, దిగుబడుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. గ్రామాల్లో సంక్రాంతి కళ కనిపిస్తోందన్నారు. భోగి రోజు ప్రధానంగా వండే అనపకా యలు రైతుల పొలాల వద్ద కొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతులకు అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని.. అన్ని వర్గాలవారు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు.




పొలంలో పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించిన ఎన్‌జీఓ సేట్రీస్

## - ఆంధ్ర రైతులకు మెరుగైన పంటల కోసం తొలి మట్టి పరీక్షా కేంద్రం ప్రారంభం

అనంతపురం, జనవరి 13 ప్రభాతవార్త బ్యూరో

పర్యావరణ పునరుద్ధరణ, చెరువుల పునరుజ్జీవనంలో సేట్రీస్ చేసిన కృషిని ప్రశంసిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సేట్రీస్ ఎన్విరాన్‌మెంటల్ ట్రస్ట్ మకర సంక్రాంతి సందర్భంగా రైతుల కోసం ఒక కీలక కార్యక్రమాన్ని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్‌లో తమ తొలి మట్టి పరీక్షా కేంద్రాన్ని ప్రారంభిస్తూ, అగ్రోఫారెస్ట్రీ, గ్రామీణ జీవనోపాధులను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యంగా ఉంది. మకర సంక్రాంతి అనేది భారతదేశ వ్యాప్తంగా రైతులు తమ పంటలను సంబరంగా జరుపుకొని, తదుపరి సాగు కాలానికి భూమిని సిద్ధం చేసుకునే సమయం. ఆంధ్రప్రదేశ్‌లో భూమిని భూమి తల్లిగా భావిస్తారు. ఈ నేపథ్యంలో భూమిని పోషించే రైతులకు గౌరవం తెలియజేయడమే సేట్రీస్ ఈ కార్యక్రమం ద్వారా చేస్తున్న ప్రయత్నం. ఈ మట్టి పరీక్షా కేంద్రం సేట్రీస్ అగ్రోఫారెస్ట్రీ కార్యక్రమాలతో అనుసంధానమైన రైతులకు మట్టి పరీక్షా సేవలను అందించనుంది. ఆధునిక సాంకేతికత ఆధారిత వేగవంతమైన పరీక్షా విధానంతో, మట్టి యొక్క పీహెచ్ విలువ, సేంద్రీయ కార్బన్, ఎన్‌పీకే పోషకాలు, సల్ఫర్, ముఖ్యమైన సూక్ష్మపోషకాలు వంటి అంశాలను పరీక్షించి, ఒక గంటలోపు స్పష్టమైన మట్టి ఆరోగ్య నివేదికలను అందించగల దు. అనంతపూర్ ప్రాంతం వాతా వరణ మార్పులు, మట్టి క్షీణత, పెరుగుతున్న వ్యవసాయ ఖర్చుల వంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. మట్టికి నిజంగా ఏమి అవసరమో రైతులకు తెలియజేయడం ద్వారా, ఈ కేంద్రం అనవసరమైన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో, ఖర్చులు ఆదా చేసుకోవడంలో, సరైన పంటలు, చెట్ల నాటకం గురించి అవగాహన కల్పించడంలో సహాయపడుతుంది. సమాజ ఆధారిత, సమగ్ర పరిష్కారాల పట్ల సేట్రీస్ నిబద్ధతను చాటుతూ, ఈ మట్టి పరీక్షా కేంద్రాన్ని పూర్తిగా మహిళలతో కూడిన బృందం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి ఇన్ఫోసిస్ మద్దతు అందించడంతో, రాబోయే ఏడాదిలో 15,000 మందికి పైగా రైతులకు సేవలందించే సామర్థ్యాన్ని సంస్థ పెంచుకోనుంది.



ప్రశంసలు అందు కున్న టీం సభ్యులు

# గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త

ప్రగతికి పట్టు కొమ్మలైన గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్య ంగా తమ కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో, చిత్తశుద్ధితో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండ లంలోని తొండపాడు గ్రామంలో మంగళవారం 8 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. తదుపరి శ్రీరంగనాథ స్వామిని దర్శించుకుని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జరగనున్న బొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలి ంచారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, ఆలయ కార్యనిర్వణాధికారి శోభాలను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, పార్టీ కన్వీనర్ లక్ష్మిరంగయ్య, దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రంగస్వామిరెడ్డి, మాజీ అధ్యక్షులు చిన్నరెడ్డియాదవ్, ఎంపిటిసి నారాయణస్వామి, నాయకులు చికెన్ శీనా, రమేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే భూమి పూజ చేస్తున్న దృశ్యం



ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలిస్తున్న దృశ్యం